# యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కు వెళుతున్న భారతీయ నాగరికులకు సూచన

## (డిసెంబర్ 30, 2015)

డిసెంబర్ 30, 2015

యునైటెడ్ స్టేట్స్ లోని రెండు విద్యా సంస్థలలో అనగా సాన్ జోస్ లో వున్న సిలికాన్ వాలీ యునివర్సిటి మరియు ఫ్రెమాంట్ లో వున్న నార్త్ వెస్టర్న్ పాలిటెక్నిక్ యునివర్సిటి లో విద్యనభ్యసించటానికి వెళుతున్న వాలిడ్ స్టూడెంట్ వీసా కలిగి వున్న భారతీయ విద్యార్థులకు US ఇమ్మిగ్రేషన్ అధికారులు US లోకి ప్రవేశాన్ని తిరస్కరించిన సంఘటనల కు సంబంధించి 23 డిసెంబర్ 2015 న జారీ చేసిన సూచన కు కొనసాగింపుగా ఇది జారీ చేయబడుతున్నది.

ఆ తరువాత కూడా, వాలిడ్ స్టూడెంట్ వీసా కలిగి US విద్యా సంస్థలలో విద్యనభ్యసించటానికి వెళుతున్న భారతీయ విద్యార్థులకు US లోకి ప్రవేశాన్ని తిరస్కరించిన మరికొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయిఊ. బిజినెస్/టూరిజం/వర్క్ వీసాలతో ప్రయాణిస్తున్న కొంతమంది భారతీయ నాగరికులను కూడా వెనక్కి పంపారు. ఈ విద్యార్థులను వెనక్కి పంపాలన్న నిర్ణయం వారు చేరిన విద్యా సంస్థలు " బ్లాక్ లిస్ట్ " చేయబడటం వలన కాదని, US ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆయా విద్యార్థులను అంచనా వేసి అందించిన సూచన పై జరిగిందని US ప్రభుత్వం తెలిపింది. US ప్రభుత్వం ప్రకారం, వెనక్కి పంపబడిన వ్యక్తులు బార్డర్ పాట్రోల్ ఏజెంట్ కు ఇచ్చిన సమాచారం వారి వీసా స్టేటస్ కు విరుద్ధంగా వుంది.

భారత ప్రభుత్వం ఈ విషయమై US ప్రభుత్వం తో నిరంతరం సంపర్కములో వుంటుంది. వారి ఎంబసీలు/కాన్సులేట్లు జారీ చేసిన వీసాలను US అధికారులు గౌరవించాల్సిన అవసరాన్ని మేము గట్టిగా నొక్కి చెప్పాము.

అయితే, US విద్యా సంస్థలలో అడ్మిషన్ కోరుతున్న అందరూ భారతీయ విద్యార్థులకు వారు అడ్మిషన్ కోరుకుంటున్న విద్యా సంస్థలకు సరైన అనుమతులు మరియు సామర్థ్యము వున్నాయో లేవో పరీక్షించి నిర్ధారించుకోవలసిందిగా పునరుద్ఘాటించమైనది. ప్రయాణ పత్రాలతో పాటు, విద్యార్థులు ఇంకా వారి స్టడీ ప్లాన్లు, వసతి, ఆర్థిక మద్దతు, ఆరోగ్య సంరక్షణ గూర్చిన

ఏర్పాట్ల కు సంబంధించిన పత్రాలను వెంట తప్పనిసరిగా తీసుకువెళ్లాలి, ఇంకా (US లో ప్రవేశ సమయములో) US ఇమ్మిగ్రేషన్ అధికారులతో ఇంటర్వ్యూ కై విద్యార్థులు తయారుగా వుండాలి. అలాగే, US కు ఇతర వీసాలపై ప్రయాణిస్తున్న అందరు భారతీయ నాగరికులకు కూడా వసతి, ఆర్థిక మద్దతు, ఆరోగ్య సంరక్షణ గూర్చిన ఏర్పాట్ల కు సంబంధించిన పత్రాలు మరియు స్పాన్సర్ షిప్ వివరాలు దగ్గర వుంచుకోవాల్సిందిగా సూచించడమైనది.

న్యూ ఢిల్లీ
30 డిసెంబర్, 2015